**పత్రికాప్రకటన** **కాకినాడ, నవంబర్ 28, 2019.**

జనవరి 1 నుండి ప్రభుత్వం అమలు చేయనున్న వై.యస్.ఆర్. నవశకం కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

గురువారం కలక్టర్ తమ కార్యాలయ సమావేశ మందిరంలో వైయస్ఆర్ నవశకం అంశాలపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ బియ్యం కార్డులు, వైయస్ఆర్ పింఛన్ కానుక, వైయస్ఆర్ సున్నా వడ్డీ, వైయస్ఆర్ నేతన్న నేస్తం, ఇమామ్, మౌజన్, పాస్టర్ల గౌరవ వేతనం, కాపునేస్తం, షాపులున్న రజకులు, నాయిబ్రాహ్మణులు, టైలర్లు, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న అమ్మ ఒడి, అర్చక భృతి, ఆరోగ్య శ్రీ కార్డులు, తొమ్మిది రకాల వ్యాధిగ్రస్తులకు చెల్లించే ఫింఛన్ల డేటా సజావుగా జరిగే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. డేటాసేకరణలో వాలంటీర్లకు అర్హతలకు సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన ఉండే విధంగా క్షేత్ర స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. డేటా ఎంట్రీ పనులకు ఇటీవల నియమితులు సర్వేయర్లను మినహాయింపు ఇవ్వాలని కలక్టర్ తెలిపారు.

డిశంబర్ 15 నుండి మార్చి 31, 2020 వరకు సదరన్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులను ఆరోగ్య కేంద్రాలు, నియోజకవర్గాల పరిధిలో చేపట్టే విధంగా తేదీలను తెలియజేయడం జరుగుతుందని కలక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి పై ఏర్పాటు చేసిన 14400 టోల్ ఫ్రీ నెంబరును విస్తృత స్థాయిలో తెలిపే విధంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి కార్యాలయాల వరకు వీటిని ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నవశకం కార్యక్రమాలను అధికారులు ఒక ఛాలెంజ్ గా తీసుకుని, సమర్ధవంతంగా చేపట్టి జిల్లా పని తీరు ప్రస్ఫుటమయ్యే విధంగా పని చేయాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు ఆయా పధకాలకు సంబంధించిన వివరాలను అధికారులకు అవగాహన కల్పించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్ జి.లక్ష్మిశ, జేసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.